క్లుప్తంగా

కేంద్ర పథకాలపై అవగాహన



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక, రేకులపల్లి గ్రామంలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి అధికారులు అవగాహన కల్పించారు. కేంద్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఎంపీడీవో లక్ష్మణ్, సర్పంచులు ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో పిట్ల కృష్ణ మహరాజ్



నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం గ్రామ శివారులోగల లింగేశ్వరగుట్ట ఆశ్రమ వ్యవస్థాపకుడు పిట్ల కృష్ణ మహరాజ్‌కు అయోధ్యలోని బాలరాముడి ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానం అందింది. ఈనేపథ్యంలో ఈనెల 19న పిట్ల కృష్ణ మహరాజ్ అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. సోమవారం బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠకు హాజరైనట్లు ఆయన తెలిపారు. అయోధ్యలో జరిగిన మహత్తర కార్యంలో పాల్గొనడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఆరోగ్య చైతన్య వేదిక రాష్ట్రస్థాయి క్యాలెండర్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. వేదిక వ్యవస్థాపకుడు, కన్వీనర్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, కావేరి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీవెంకటేష్, ఏవో గంగాధర్, మేనేజర్ గోపికృష్ణ, క్యాషియర్ మోయిజ్ పాల్గొన్నారు.

టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌అర్బన్: నగరంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం డీఈవో దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము, ప్రధాన కార్యదర్శి మాలకొండయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అక్బర్ భాషా, ఉపాధ్యక్షులు బుస్నే రాజేందర్, జిల్లా కార్యావర్గ సభ్యులు కాసర్ల నరేశ్, ఖగోవర్ధన్, మంగ్యా, రవీందర్, గంగాప్రసాద్ పాల్గొన్నారు.

'న్యాయ యాత్ర'పై దాడి సరికాదు



ఖలీల్‌వాడి: అసోంలో భారత్ జోడో న్యాయ యాత్రపై బీజేపీ శ్రేణుల దాడి సరికాదని ఎన్ఎస్‌యూఐ నాయకులు అన్నారు. దాడిని ఖండిస్తూ సోమవారం నగరంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీ, అస్సాం సీఎంలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు నిఖిల్‌రెడ్డి, బోరుగుపల్లి శివ మాట్లాడుతూ.. అసోంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో న్యాయ యాత్రతో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి పెరిగిన ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు ఇలాంటి కుయుక్తులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. నాయకులు శివ, విశాల్ రెడ్డి, సిరోజన్ రెడ్డి, చందు, సాయి కిరణ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పద్మశాలి సంఘం ఆశోక్‌వీధి తర్ప నెం.1 నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యేముల సూర్యప్రకాశ్‌రావు, ప్రధాన కార్యదర్శి అల్వాల లక్ష్మన్, కోశాధికారిగా బొడ్డు గంగాధర్, ఉపాధ్యక్షులుగా మూడ రవి, గోరింట్యాల సేనాధిపతి, సహాయ కార్యదర్శులుగా వడ్నాల ఆశోక్, గంగుల శివకుమార్ ఎన్నికయ్యారు. అడ్వకేట్ సిలివేరి విజయ్‌కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

నేడు పలు గ్రామాల్లో కరెంట్ కోత

డిచ్‌పల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డిచ్‌పల్లి ట్రాన్స్‌కో ఏఈ సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. కమలాపూర్, మిట్టాపల్లి, రాంపూర్, దూస్‌గాం, కంజర్ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లతో పాటు మిట్టాపల్లి పవర్ గ్రిడ్‌లో నేడు మరమ్మతులు చేస్తారని తెలిపారు. దీంతో ఆయా గ్రామాల్లో ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.

జై శ్రీరామ్..

- ఊరూవాడా మార్మోగిన రామనామస్మరణ
- స్క్రీన్లపై అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠను తిలకించిన భక్తులు
- రామ, హనుమాన్ ఆలయాల్లో పూజలు, అన్నదానాలు



గోల్‌హనుమాన్ వద్ద దీపారాధన



డిచ్‌పల్లి స్టేషన్ వద్ద రామభక్తుల శోభాయాత్ర

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: జై జై రామ్, జై శ్రీరామ్ అంటూ ఊరు, వాడా రామనామస్మరణ మార్మోగింది. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ప్రజలందరూ సోమవారం అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా రామనామస్మరణ చేస్తూ, టీవీలు, భారీ స్క్రీన్లలో కార్యక్రమాన్ని వీక్షించారు. అలాగే స్థానిక రామాలయాలు, హనుమాన్ మందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అనేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఆలయ కమిటీలు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. జిల్లా కేంద్రంలోని ఖిల్లా రామాలయం, సుభాష్‌నగర్‌లోని రామాలయం, పెద్ద రాం మందిరం గాజుల్‌పేట్, ఆర్యనగర్‌లోని రామాలయం, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, ఇందల్వాయి రామాలయంతోపాటు హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రామనామ స్మరణలు, హనుమాన్ చాలీసా పఠనం, భజనలు, కీర్తనలతో ఆలయాలు మార్మోగాయి. పలు ఆలయాల వద్ద భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి, అయోధ్యలో జరిగిన కార్యక్రమాన్ని వీక్షించారు. పలు మండలాల్లో హిందూ సంఘాలు, బజరంగ్‌దళ్ సభ్యులు, రామభక్తులు పెద్దఎత్తున శోభాయాత్రలు నిర్వహించారు. ఖిల్లా రామలయంలో మేయర్ దంపతులు దండు నీతూకిరణ్, శేఖర్ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, జెండా బాలాజీ ఆలయం, గోల్ హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్ఆర్ చౌరస్తాలోని హనుమాన్ ఆలయంలో అన్నదానం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ఖిల్లా రఘునాథ ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, అలాగే పలు ఆలయాల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పూజలు నిర్వహించారు.



ధర్మారం(బి)లో అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో..



పడకల్ రామాలయంలో..



గోల్ హనుమాన్ వద్ద దాండియా ఆడుతున్న భక్తులు



నారాయణపల్లెలో రామయ్య ముగ్గు వేస్తున్న యువతులు.. తెయూ క్యాంపస్‌లో..



చింతలూర్‌లో స్వామివారి చిత్రపటాల పంపిణీ



పెద్దరాంమందిరం వద్ద భక్తులకు ప్రసాద వితరణ



ఘన్‌పూర్‌లో అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను ప్రత్యక్షంగా తిలకిస్తున్న గ్రామస్తులు



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న కులాచారి దినేష్.. సిరికొండలో..



గుజరాతి పాటిదార్ సనాతన్ సమాజ్ ఆధ్వర్యంలో..



సిరికొండ మండలం గడ్కోల్‌లో..



ధర్పల్లిలో ఉత్సవమూర్తుల శోభాయాత్ర



మాధవనగర్ సాయిబాబా ఆలయం వద్ద..



మంచిప్ప గ్రామంలో..



ధర్మారం గ్రామంలో..



నగరంలోని దేవీ రోడ్డులో..



ఎల్లమ్మగుట్ట హనుమాన్ మందిరంలో..



నగరంలో భజనలు నిర్వహిస్తున్న భక్తులు



చంద్రశేఖర్ కాలనీలో దీపాలతో మహిళలు



మహాలక్ష్మీనగర్ అంజనేయస్వామి ఆలయంలో..



నగరంలోని శ్రీనగర్ కాలనీలో..







నగరంలో చిన్నారుల వేషధారణ.. నృత్యం చేస్తున్న బాలిక.. మర్వాడిగల్లీ హనుమాన్ మందిరంలో..



వినాయక్‌నగర్‌లోని ఆంజనేయ విగ్రహం వద్ద..



సుభాష్‌నగర్‌లో నాటకం ప్రదర్శన

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైతే మొక్కు చెల్లించుకుంటానని ప్రకటించిన మేరకు రావుట్లలోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే న్యావనంది రామాలయంలో, మైలారంలోని వెంకటేశ్వరాలయంలో, మండల కేంద్రంలోని లొంక రామలింగేశ్వరస్వామి ఆలయంలోనూ వారు పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేడు అయోధ్య రామాలయ ప్రారంభోత్సవంతో దేశమంతా పండుగలా ఉందన్నారు. న్యావనంది శాంతినగర్ కాలనీలో డ్రెయినేజీ, సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. నాయకులు రవి, భాస్కర్‌రెడ్డి, ఎర్రన్న, నరేష్, రమేష్, ప్రసాద్, లింగం, నాని, భాస్కర్, సాయిలు, సంతోష్, సురేష్‌రెడ్డి, కుందేళ్ల శ్రీనివాస్, దేగాం సాయన్న, మహేష్‌రెడ్డి, ఆసిఫ్, ముత్తెన్న, సంతోష్‌రెడ్డి, నర్సారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దిగంబర్, శోభన్, సంతోష్‌నాయక్, జీవన్‌నాయక్, గోవర్ధన్, నర్సారెడ్డి, నర్సింగ్, రాజారెడ్డి, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.



న్యావనందిలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

మార్కెట్‌లోకి బజాజ్ ఈవీ చేతక్

నిజామాబాద్ సిటీ: నగరంలోని విజయ్ గణపతి ఆటోమోటివ్ షోరూంను సోమవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా బజాజ్ ఈవీ చేతక్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసి, తొలి వాహనాన్ని వినియోదారుడికి అందజేశారు. షోరూం యజయాని వీరేషం, ఏఎస్ఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	32	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బిర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			


- సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,100	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,108		

- నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	నా సామిరంగ -1.35, 4.35, 10.45 గుంటూరుకారం - 7.40
స్క్రీన్-2	గుంటూరుకారం (తెలుగు) - 10.25, 4.20, 10.30 సైంధవ్ (తెలుగు) - 1.30, 7.30
స్క్రీన్-3	హనుమాన్(తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.35, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హనుమాన్-9.40, 1.00, 4.20, 7.40, 11.00
స్క్రీన్-2	హనుమాన్(హిందీ)-12.00, 6.40, 10.00, గుంటూరుకారం - 3.20
స్క్రీన్-3	గుంటూరుకారం-11.40, 6.20, 9.40 హనుమాన్(హిందీ)-3.00
స్క్రీన్-4	నా సామిరంగ (తెలుగు)-12.40, 6.50, 10.00, సైంధవ్ - 3.50
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	నా సామిరంగ(తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	సైంధవ్(తెలుగు)

సంక్షిప్తం

విద్యార్థులకు అభినందన



నిజామాబాద్‌అర్బన్: మహారాష్ట్రలోని నాసిక్‌లో ఇటీవల జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్ కార్యక్రమంలో గిరిరాజ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు (ఎన్ఎస్ఎస్ వలంటీర్లు) పాల్గొని, ప్రతిభ కనబర్చారు. దీంతో విద్యార్థులు రేవంత్ చారి, భావన గౌడ్‌ను సోమవారం ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి అభినందించి, సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీక్, అధ్యాపకులు వేణు ప్రసాద్, సత్య వరప్రసాద్, అంబర్ సింగ్, సుమలత, సతీష్ కుమార్, రవిరాజ్, సునీత పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ



సిరికొండ: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్ ఆధ్వర్యంలో అయోధ్య ఆలయ చరిత్రను తెలిపే పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ సుంకం గణేష్, ప్రిన్సిపాల్ అశోక్ ఉన్నారు.

జార్జిరెడ్డికి ఘన నివాళి



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం విప్లవ వీరుడు జార్జిరెడ్డి జయంతిని పీడీఎస్‌యూ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జార్జిరెడ్డి చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నాయకులు అనిల్‌కుమార్, ప్రణయ్, మమత, రక్షిత, ఐశ్వర్య, మీనాక్షి, గోపాల్, సతీష్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని సూర్యనగర్‌లో నివాసం ఉండే నిరుపేదైన మంజుల కుటుంబానికి సోమవారం శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి సభ్యులు నిత్యావసర సరుకులు, రూ.6వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. సమితి అధ్యక్షుడు వంగల రమణాచారి, కోశాధికారి చిలుముల భూషణ్‌చారి, కమిటీ నిర్వహణ సభ్యులు మగ్గిడి వేణుగోపాల్‌రావ్, తాటి శ్యామ్ కుమార్, గాదెవారి ప్రవీణ్ పాల్గొన్నారు.